RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ ఆదివారం 11.01.2026 సంపుటి : 03 సంచిక : 41 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Sunday 11.01.2026 Volume: 03 Issue 41 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## చిన్నపిల్లల కిడ్నాప్ ముఠా అరెస్ట్



2

## సినిమాటోగ్రఫీ మంత్రికి

# రేవంత్ సిన్మా?

## మంత్రి కోమటిరెడ్డికి స్కేచ్ నిజమేనా?

## ఫేక్ ప్రచారం చేయిస్తున్నదెవరు?

- నీవు నేర్పిన విద్యే కదా..అంటున్న ప్రతిపక్షం
- కవితను ఆడిస్తున్నది రేవంతేనా?

## రేవంత్‌ది ఏ దారి?







కె.ఆర్ ఉన్నమాట

ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియ కుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి.ఇలాంటి దారుణమై న పరిస్థితి ఉందంటే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.

తెలంగాణలో రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధ రకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం.ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడా నికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతోపాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

4

## ఢిల్లీ గజ గజ

### 4.2 డిగ్రీల సెల్సియస్ నమోదు

### కశ్మీర్‌లో గడ్డ కట్టిన దాల్ సరస్సు



**న్యూఢిల్లీ:** తీవ్ర చలితో ఢిల్లీ గజగజ వణుకుతున్నది. శనివారం 4.2 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రతతో జనవరిలో అతి శీతల దినంగా న మోదైంది. ఈ శీతాకాలంలో ఇదే అతి కనిష్ఠ ఉష్ణోగ్రత కూడా. మ రోవైపు చలి తీవ్రతకు జమ్ము కశ్మీర్ కూడా వణికిపోతున్నది. కొన్ని ప్రాం తాల్లో అయితే మైనస్ డిగ్రీలు కూడా నమోదవుతున్నాయి. సరస్సులు, కొల నుల్లో నీరు గడ్డకట్టుకుపోయింది. ప్రముఖ పర్యాటక ప్రాంతం దాల్ సరస్సు చలి తీవ్రతకు గడ్డ కట్టింది.

## మమత చర్యలపై సీబీఐ దర్యాప్తు కావాలి

### టీఎంసీ 'బలప్రదర్శన'పై సుప్రీం కోర్టుకు ఈడీ

### మా వాదన వినకుండా ఆదేశాలు ఇవ్వొద్దు

### సుప్రీంలో బెంగాల్ సర్కార్ కేవియట్ పిటిషన్



**న్యూఢిల్లీ, జనవరి 10:** ఐ-ప్యాక్ కార్యాలయాలపై తాము దాడులు నిర్వహిస్తున్న సమయంలో పశ్చిమ బెంగాల్ ముఖ్య మంత్రి మమతా బెనర్జీ తమ విధులకు ఆటంకం కల్పించారని ఆరోపిస్తూ జనవరి 8న జరిగిన సంఘటనలపై సీబీఐ దర్యాప్తును కోరుతూ ఈడీ శనివారం సుప్రీంకోర్టును ఆశ్ర యించింది. రాష్ట్ర వాదనను వినకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదని కోరుతూ బెంగాల్ ప్రభుత్వం సుప్రీం కోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత ఈడీ తన పిటిషన్ దాఖలు చేసింది. కోల్‌కతాలో గురువారం జరిగిన ఘటనలను బల ప్రదర్శనగా ఈడీ అభివర్ణించింది.ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) ప్రక్రియ ద్వారా సాధారణ పౌరులను ఎన్నికల సంఘం వేధిస్తోందని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌కు మమత శనివారం ఓ లేఖ సంధించారు. సర్ కార్యక్రమం కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాష్ట్రంలో 77 మంది చనిపోయారని ఆమె ఆరోపించారు.

## అల్మాంట్ కిడ్ సిరప్‌ను వినియోగించద్దు

### తెలంగాణ ఔషధ నియంత్రణ మండలి

**హైదరాబాద్, జనవరి 10 :** మోతాదుకు మించి రసాయనాలు కలిగిన అల్మాంట్-కిడ్ సిరప్‌ను వాడవద్దని ఔషధ నియంత్రణ మండలి



సూచించింది. ఇందులో పరిమితికి మించి ఇథిలీన్ గ్లైకాల్ ఉన్నట్టు గుర్తించామని శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. మార్కెట్‌లో ఈ టానిక్ విక్రయాలను నిలిపివేయాలని తెలంగాణ డీసీఏ డైరెక్టర్ జనరల్ షానవాజ్ ఖాసీం ఆదేశించారు. మెడికల్ షాపు నిర్వాహకులు ఆదేశాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫిర్యాదుల కోసం 1800-599-6969కు ఫోన్ చేయాలని సూచించారు.

## నౌహీరా షేక్ భూముల వేలాన్ని అడ్డుకోబోం

### తేల్చి చెప్పిన హైకోర్టు



**హైదరాబాద్, జనవరి 10 :** ఆర్థిక మోసాలకు పాల్పడిన నౌహీరాషేక్‌కు సంబంధించిన భూముల వేలం నిలిపివేయాలంటూ అదేపనిగా పిటిషన్లు వేయడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. 2019లో ఈడీ జప్తుచేసిన ఆస్తులను ఆ తర్వాత ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నించింది. ఆ భూములను నిషేధిత జాబితాలో చేర్చితే సమస్యలు ఉండవని అభిప్రాయపడింది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అల్లూరులోని 10.11 ఎకరాల భూమిని ఈడీ వేలం వేయడాన్ని సవాల్ చేస్తూ హైదరాబాద్ నానక్‌రామ్‌గూడకు చెందిన షేరాజ్ ఇతరులు వేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక ఇటీవల విచారణ జరిపారు. నౌహీరాషేక్ నుంచి తాము కొనుగోలు చేసిన భూ ములను తమ పేరిట రిజిస్ట్రేషన్ చేసేలా చేవెళ్ల సబ్‌రిజిస్ట్రార్‌ను ఆదేశించాలని కోరారు. వాదనలపై హైకోర్టు.. 20 19లో ఈడీ జప్తు చేసిన భూములను ఎలా కొనుగోలు చేస్తారని ప్రశ్నిస్తూ.. పిటిషన్‌ను కొట్టివేసింది.

## 18న సీపీఐ బహిరంగ సభ

### కూనంనేని



**హైదరాబాద్, జనవరి 10 :** సీపీఐ వందేండ్ల ఉత్సవాల ముగింపును ఘనంగా నిర్వహించనున్నామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపా రు. ఈనెల 18న ఖమ్మంలోని ఎస్ఆర్‌బీ జీఎన్ఆర్ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సభకు సీఎం రేవం త్‌రెడ్డి, వామపక్ష పార్టీ అగ్రనేతలతోపాటు సుమారు 40 దేశాలకు చెందిన ప్రతినిధులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

## నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం

**జనోదయ,మరిపెడ,జనవరి 10**



గ్రామ అభివృద్దే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని నీలికుర్తి సర్పంచ్ తొట్టి గౌతం అన్నారు.వారు స్థానిక నాయ కులతో కలిసి నీలికుర్తి గ్రామానికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న కంపచెట్లు, చెత్త చెదారాన్ని, ముళ్ళపొ దలను జేసిబితో తొలగించడంతో పాటు గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టి పిచ్చి మొక్కలను, సైడ్ కాలువలోని మట్టిని తొలగించి శుభ్రం చేయించారు. ఈ సందర్బంగా సర్పంచ్ గౌతం మాట్లా డుతూ.. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మె ల్యే జాటోత్ రామచంద్రు నాయక్ సహ కారంతో నీలికుర్తి గ్రామాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.నీలికుర్తి గ్రామం లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని సమ స్యలను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ప్రా ధాన్యత క్రమంలో సమస్యలను పరిష్క రించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభి వృద్ధి పరచడంతో పాటు సుందరంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని తెలిపా రు. నీలికుర్తి గ్రామంలో తాగునీటి, వీధిలైట్లు, మురికి కాలువల శుభ్రత తదితర వంటి అం శాలపై మొదటి ప్రాధాన్యత ఇవ్వను న్నట్లు పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్య తని ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నా రు.చెత్తను రోడ్డు పై వేయవద్దని, నీటిని వృథాగా వదలకుండా దమ్మీలను ఏర్పాటు చేయా లని ప్రజలకు సూచించా రు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథ కాలు అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్క రూ భాగస్వాములు కావాలని వారు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ వినోద్, నాయకులు తొట్టి శ్రీను,పాక భిక్షం,శరత్, నరేష్,వెం కన్న, కరుణాకర్,యాదగిరి, సోమయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించుకోవాలి



**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 10:**

ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని బెల్లంపల్లి ఏ డి ఏ రాజ నరేందర్ సూచించారు. శనివారం బెల్లంపల్లి మండలంలోని పెర్కపల్లి గ్రామంలో రైతులకు అవ గాహన కల్పించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ను అన్ని వ్యవసాయ పథకాలకు అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కిసాన్, ఎరువులు, వ్యవసాయ యాంత్రీకరణ పథకాలను రిజిస్ట్రేషన్ నెంబర్లతో అనుసంధానం చేస్తారని చెప్పారు. ఏవో ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి పౌరునికి ఆధార్ ఎంత ముఖ్య మో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అంత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయి కృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస్‌తో పాటు పలువు రైతులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల కిడ్నాప్ ముఠా అరెస్ట్

## ఊరికెళ్తున్నారా.. జర ఇల్లు భద్రం

## సిపి సన్ ప్రీత్ సింగ్

**జనోదయ, వరంగల్ క్రైమ్, జనవరి 10:**




వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్‌లకు పాల్పడుతున్న నింది తులను కాజీపేట్, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్ట్ చేశారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో..కొడుపాక నరేష్, వెల్పుల యాదగిరిగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్ట్‌కు సంబం ధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియాకు స మావేశం వివరాలు వెల్లడిస్తూ... గత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమా రుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంగటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చి న ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా కాజీపే ట్, టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందా లుగా ఏర్పడి విచారించగా నేరస్త లంలో లభించిన ఆధారాలతో పో లీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు శనివారం ఉదయం అద్దెకు తీసుకున్న కారులో మళ్ళీ చిన్న పిల్ల ల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న సమయంలో అనుమానస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ వద్ద రెక్కి నిర్వహి స్తున్న ఇద్దరు నిందితులను కాజీపేట పోలీ సులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెం బర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కి డ్నాప్‌తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్ఫోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభి నందించి రివార్డులను అందజేసా రు.సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపే ట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాం త్ రెడ్డి, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికా రులు సిబ్బందితో పాటు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

### ఊరికెళ్తున్నారా.. జర ఇల్లు భద్రం

సంక్రాంతి పండుగకు స్వగ్రా మాలకు తరలే ప్రజలతో పాటు మేడారం సమ్మక్క, సారలమ్మ జాత రకు వెళ్లే ప్రజల ఇండ్లల్లో చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన ముం దస్తు చర్యలపై సిసిఎస్ పోలీసులు రూపొందించిన కరపత్రాలను వరం గల్ పోలీస్ కమిషనర్ విడుదల చేశారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ చోరీలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.

సెలవుల్లో బయటికి వెళుతున్న పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్లు ఏర్పాటు చేసుకోవడం మంచిదని,ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ కాని డిజిటల్ లాకింగ్ సిస్టమ్ అమర్చుకోవాలని సూచించా రు.బీరువా తాళాలు ఇంటిలో బెడ్ క్రిందకాని, బట్టల క్రిందకాని పెట్ట కుండా, వెంట తీసుక వెళ్ళాలని తెలిపారు.

తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్లో లేదా మీగ్రామ పోలీస్ అధికారికి సమాచారం ఇవ్వాలని, విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్ర పర్చుకోవాలి లేదా వెంట తీసుకవె ళ్ళాలి తప్ప పక్కింటి వారికి లేదా తెలిసిన వారికి ఇచ్చి మోసపోవద్దని వివరించారు.వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకో వాలని,ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిదనీ, ఇంటి ముందు గేటుకు తాళం వేస్తే ఇంటిలో ఎవరు లేరని దొంగలు గుర్తిస్తారని తెలిపారు.

**సీసీ కెమెరాలను అమర్చుకోవాలి...**

**సీసీ టీవీ కెమెరాలను అమర్చు కోవడం ద్వారా ఆన్ లైన్లో ఎప్పటి కప్పుడు మొబైల్‌లో మీ ఇంటిని, పరిసరాలను లైవ్‌లో చూసుకొ వచ్చు అని కమిషనర్ వెల్లడిం చారు.**

# ఆపరేషన్ స్మైల్ టీం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

**-స్మైల్ టీం ఇంచార్జ్ ఎస్సై ఎన్ శ్రీనివాస్ -**





**జనోదయ, మందమర్రి జనవరి 10:**

పట్టణం లోని వివిధ ప్రాంతాల్లో బడీడు పిల్లలు పనుల్లో, బయట కనిపిస్తే ఆపరేషన్ స్మైల్ టీంకు సమాచారం అందించాలని స్మైల్ టీం ఇన్చార్జ్ ఎస్ఐ ఎన్ శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో వ్యాపార సంస్థలలో శనివారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాల కార్మికులు, అనాధ పిల్లలు, అనుమానస్పదంగా తిరుగుతున్న పిల్లలు కనిపిస్తే వెంటనే ఆపరేషన్ స్మైల్ టీంకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈనెల ఒకటి నుండి 31 వరకు బాల కార్మికులు, 6 నుండి 14 ఏళ్ల మధ్య బడీడు పిల్లల గుర్తింపుకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. స్పెషల్ డ్రైవ్‌లో గుర్తించిన బాల కార్మికులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు తాజుద్దీన్, రవి, హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య , స్వప్న, చైల్డ్ డిపార్ట్మెంట్ అధికారి సౌజన్య పాల్గొన్నారు.



# మాంటిసోరి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

**జనోదయ, మందమర్రి జనవరి 10:**

పట్టణంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన రంగురంగుల రంగవల్లులు పలువురుని ఆకట్టుకున్నాయి. సంస్కృతి సంప్రదాయాలకనుగుణంగా చిన్నారుల వేషధారణ, రంగవల్లులు, బోగి మంటలు, హరిదాసు కీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ పోలు శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్రాంతి సంస్కృతిని కలిపే గొప్ప పండుగని, గంగిరెద్దుల ఆటలు, హరిదాసుల కీర్తనలు, రంగవల్లులు, భోగి మంటలు, బసవన్నల సందడి, పిండి వంటల ఘుమఘుమలు అన్ని కలగలిపి సంక్రాంతి పండుగ అని పండుగ విశిష్టతను తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పోలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరికలతో ఊపందుకున్న నియోజకవర్గ రాజకీయం

**జనోదయ,రామగుండం జనవరి 10:**



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కాంగ్రెస్ పార్టీలో అధికారికంగా చేరడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీలో చేరిన సందర్భంగా రాజ్ ఠాకూర్ పార్టీ కండువా కప్పి సతీష్‌ను ఆహ్వానించారు. ఈ చేరికతో పట్టణ రాజకీయాల్లో కాంగ్రెస్ బలం మరింత పెరుగుతుందన్న అభిప్రాయం కార్యకర్తల్లో వ్యక్తమవుతోంది. అనంతరం సతీష్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ విస్తరణపై చర్చించారు. అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిను కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల వద్దకు విస్తృతంగా తీసుకెళ్లడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో, రామగుండం రాజకీయాల్లో కాంగ్రెస్ శక్తి మరింత పటిష్టమవుతున్నదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి.

**వివేకానంద విద్యాలయంలో**

# సంక్రాంతి వేడుకలు



**గంగాధర ,జనోదయ జనవరి10:**

గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో శనివారం ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహ భరితంగా నిర్వహించారు. పండుగ సందర్భంగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు, రంగుల ము గ్గులు, పిండి వంటకాలైన పొంగల్‌ను విద్యార్థులతో తయారు చేయించి సంప్రదాయ పండుగ వాతావరణాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మరెడ్డి మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలు నేటి తరం విద్యార్థులు మరిచిపోకుండా ఉండేందుకు పండుగల ప్రాముఖ్యతను వివరించామని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంప్ర దాయ నృత్యాలు, హరిదాసు వేషధారణ, సోధమ్మ వేషధా రణలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనంత రెడ్డి. ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు , ఉపాధ్యా యులు ఉషారాణి తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో లక్ష్యాలను సాధించాలి

**-డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె వెంకటేశ్వర్లు-**

**జనోదయ, మందమర్రి జనవరి 10:**



ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ సమిష్టిగా కృషి చేయాలని సమిష్టి కృషితోనే లక్ష్యాలను అధిగమించవచ్చని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ కే వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఏరియాలోని కేకే ఓసి లో జరుగుతున్న రైల్వే సైడింగ్ పనులను శనివారం ఆయన ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే సైడింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జివెల్ ప్రసాద్, సివిల్ ఎస్ఈ శ్రీధర్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయి, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి

**జనోదయ, బెల్లంపల్లి, జనవరి 10:**

రానున్న మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన పోలిం గ్ కేంద్రాలను శనివారం ఏసీపి ఏ. రవికుమార్, మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావులు సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో భద్రత పెంచుతున్నట్లు తెలిపారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



జనోదయ



# పొమ్మనలేక కాదు...

# పొమ్మనే పొగ

## మంత్రి కోమటిరెడ్డికి రేవంత్ స్కెచ్ నిజమేనా?

## ఫేక్ ప్రచారం చేయిస్తున్నదెవరు?

- నీవు నేర్పిన విద్యే కదా..అంటున్న ప్రతిపక్షం
- కవితను ఆడిస్తున్నది రేవంతేనా?

## రేవంత్‌ది ఏ దారి?







కె.ఆర్ ఉన్నమాట

ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియకుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి.ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందంటే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.

**తెలంగాణలో** రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధ రకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం.ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడా నికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతోపాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.

**తెలంగాణలో** రాజకీయాలు అబద్ధపు ప్రచారం పునాదుల మీదనే తమ భవిష్యత్‌ని నిర్మిస్తున్నట్లుగా ఉంది.తమ ప్రత్యర్థి పార్టీలు, నేతలని దెబ్బతీయడానికి ఫేక్ అస్త్రాన్ని ఉపయోగిస్తున్న ప్రమాదకర పోకడ తెలంగాణ రాజకీయాల్లో దర్శనమిస్తోంది.జరగని విషయాన్ని జరిగినట్లుగా ప్రజలందరిని నమ్మించడానికి వివిధరకాల పద్ధతుల్లో తప్పుడు ప్రచారాలను చేపడుతున్నారు.ఈ తోవలో ఏ రాజకీయపార్టీని కానీ ఏ నేతని కానీ తప్పుపట్టలేం. ఎందుకంటే మెజార్టీ రాజకీయ పార్టీలు,నేతలు తమ స్వంత డప్పు కొట్టుకోవడానికి అలాగే ప్రత్యర్థుల మీద దుష్ప్రచారం చేపట్టడానికి ఎవరికి వారు సోషల్ మీడియా టీంలతో పాటు మెయిన్ స్ట్రీం మీడియాలను ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇందులో స్వంత డప్పు కొట్టుకుంటే నష్టమేమీ లేదుకావచ్చు..కానీ దుష్ప్రచార ఎత్తుగడ అనేదే ప్రమాదకరం.తమ ప్రత్యర్థులని మానసికంగా వేధించి వారిని ప్రజల్లో పలచన చేయడానికి ఎంతకైనా దిగజారుతూ చిన్న విషయాలని కూడా భూతద్దంలో చూపెడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి హద్దులు దాటుతున్న వైనాన్ని ఇప్పుడు చూస్తున్నాం. ఇటీవల సామాజిక మాధ్యమాల్లో ఒక డిజిటల్ పత్రిక క్లిప్పింగుల పేరుతో పూర్తిగా అసత్య ప్రచారాన్ని చేపడుతున్నారు.ఉదాహరణకు ఆ నేత ఆ హీరోయిన్‌తో దొరికిందని..ఇది తెల్సి భార్య చెప్పుతో కొట్టిందని..ఈ నేతని స్వంత తమ్ముడే చితకబాదిండని ఇలా రకరకాల ఫేక్ ప్రచారాలను పత్రికల క్లిప్పింగులను సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు.చివరికి ఈ విషయాలు పెద్ద పత్రికల క్లిప్పింగుల పేరుతో వస్తే ప్రజలు నమ్ముతారని కొన్ని పెద్దపత్రికల పేరుతో నకిలీ పేపర్ క్లిప్పులను తయారు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేస్తున్నారు.ఇటీవల జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాద్ మీద స్వయంగా రాష్ట్రమంత్రి స్వంత పత్రిక వెలుగు పత్రిక పేరుతో దుష్ప్రచార పత్రిక క్లిప్పులు సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేయడం చూశాం. అంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇన్‌చార్జిగా ఉన్న మంత్రి వివేక్ వెంకటస్వామి స్వంత పత్రికలోనే అధికార పార్టీ అభ్యర్థికి వ్యతిరేకంగా ప్రచారం జరిగితే నమ్మేవారు కూడా ఉంటారు.అది నకిలీ పత్రిక క్లిప్ అని గుర్తించేవారు తక్కువ.అయితే ఇటీవల తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి పత్రికల ఎండీ వేమూరి రాధాకృష్ణను నూతన సంవత్సర సందర్భంగా శుభాకాంక్షలు చెప్పడానికి వెళ్ళిన సందర్భంలో దిగిన ఫొటోని అదే పత్రిక పేరుతో ఫేక్ ప్రచారానికి ఉపయోగించడం గమనార్హం. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి ఏబీఎన్ స్టూడియోకి వందకోట్ల విలువ చేసే 20 ఎకరాల భూమిని ఫ్యూచర్ సిటీలో కేటాయించారని ఈ సందర్భంగా ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణలో, ఏపీలో చంద్రబాబు నాయుడులు మళ్ళీ గెలుస్తారని చెప్పినట్లుగా అచ్చం ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చినట్లుగా నకిలీ పత్రిక క్లిప్పును తయారు చేసి సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం చూశాం.మరుసటి రోజు ఆంధ్రజ్యోతి పత్రిక ఈ విషయాన్ని ఖండించాల్సి వచ్చింది.అదేవిధంగా మంత్రి కోమటిరెడ్డి మీద సీఎం రేవంత్ రెడ్డి నిఘా పెట్టారంటూ కథనం దిశ పత్రిక పేరుతో ఓ నకిలీ పేపర్ క్లిప్పుతో ఫేక్ ప్రచారం చేయడం చూశాం.ఇదంతా చూస్తే ఒక అగ్రశ్రేణి మీడియాల పేరిట ఇలాంటి ఫేక్ పత్రిక క్లిప్పులు వస్తే ప్రజలు నిజం అనుకునే అవకాశం ఉంటుంది. ఎందుకంటే ఏది నిజమో? ఏది అబద్ధమో గుర్తించగల తీరిక,అవగాహన అందరికీ ఉండాల్సిన అవసరం ఉండదు.ఈ పరిస్థితుల్లో పెద్ద మీడియాలు కూడా ఇలా తప్పుడు ప్రచారాల బారిన పడక తప్పడం లేదు.పెరిగిన సాంకేతిక టెక్నాలిజీ,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మూలంగా ఒక అబద్ధాన్ని నిజం అని నమ్మించే అవకాశాలు, ప్రమాదాలు పొంచి ఉన్నాయి. ఇప్పుడు తెలంగాణ రాజకీయం ఈ తప్పుడు ప్రచార వలలో చిక్కింది.ఎంతటి రాజకీయ నేతైనా ఈ ఫేక్ సుడిగుండంలో చిక్కక తప్పదు.

తాజాగా రాష్ట్రమంత్రి కోమటిరెడ్డి ఈ విషయం మీద తన ఆవేదన వ్యక్తం చేశారు.మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అబండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు.రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షస్తాడు' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యక్తంచేసిన ఆవేదనను అర్థం చేసుకోవాల్సిందే.అయితే ఈ పరిస్థితి తలెత్తడానికి కేవలం ఏ ఒక్కరో కాదు.గత కేసీఆర్ సర్కార్ హయాంలో కూడా ఇరుపక్షాలు అనేక తప్పుడు నకిలీ వార్తలు..నీతిమాలిన బూతుల ప్రయోగం చేసిన విషయం మరువరాదు.నేటి పాలకులు నాటి పాలకుల ప్రభను నేలకు దిగజార్చడానికి అనేక అనైతిక పద్ధతులను అవలంభించిన మాట కాదనలేం.ఇప్పుడు అదేతోవలో నాటి పాలకులు నేడు నడుస్తున్నారు.అయితే ఇప్పుడు ఈ ఫేక్ ప్రచార విష కౌగిలిలో అన్ని రాజకీయపక్షాలు, నేతలు నలిగిపోక తప్పదు.అటు అధికారులుకానీ ఇటు పాలకులు కానీ ఫేక్ ప్రచారాన్ని,బురదజల్లే రాజకీయాలని అరికట్టాలని ఏనాడూ చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. అధికారంలో ఉంటే ఒక మాట..ప్రతిపక్షంలో ఉంటే మరోమాటనే వారు అవలంభిస్తూ వస్తున్నారు.అందుకే ఈ జాడ్యం ముదిరి నేడు మంత్రులు,సీఎంలే కన్నీళ్లు పెట్టుకునే దౌర్భాగ్యస్థితికి చేరింది.ఈ పరిస్థితిపై రాజకీయాలకు అతీతంగా పాలకులు దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఇక ఈ పరిస్థితి ఇలా ఉంటే పెద్ద సినిమాల టికెట్ల రేట్ల పెంపు అనేది చర్చల్లో ఉన్న అంశంగా ఉంది.వాస్తవానికి తెలంగాణలో అసెంబ్లీ సాక్షిగా సీఎం,మంత్రులు సినిమాల టికెట్ల రేట్లను పెంచమని గొప్పగా ప్రకటించిన విషయం తెల్సిందే. అయితే ఆ ప్రకటన వెలువడిన కొద్దిరోజులకే ఓ అగ్ర హీరో సినిమా టికెట్ల రేట్లను పెంచుకునే అవకాశం కల్పించి రేవంత్ సర్కార్ విమర్శలపాలయింది.తాజాగా ప్రభాస్ నటించిన రాజాసాబ్ సినిమా టికెట్ల రేట్ల పెంపు విషయంలో రాష్ట్ర హైకోర్టు రేవంత్ ప్రభుత్వానికి శుక్రవారం మొట్టికాయలు వేసిన సంగతి తెల్సిందే. అసలు తెలంగాణలో సినిమాటోగ్రఫీ మంత్రిత్వ శాఖపై విమర్శలు వస్తూనే ఉన్నాయి.ఈ శాఖకు మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఉన్నారు.అయితే ఆయనకు తెలియకుండా సినిమా టికెట్ ధరలు పెంపుపై ఎవరు సంతకం చేశారనే విషయం కలకలం రేపుతోంది.సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంత కం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడిం చారు.మంత్రి కోమటిరెడ్డి ప్రకటన చూస్తే రేవంత్ సర్కార్ ఏ దిశలో పయనిస్తోందో అర్థం చేసుకోవచ్చు. ఓ శాఖలో ఆ శాఖ మంత్రికి తెలియకుండా నిర్ణయాలు ఎలా జరుగుతాయో రేవంత్‌కే తెలియాలి. ఇలాంటి దారుణమైన పరిస్థితి ఉందం టే అది ముమ్మాటికీ సీఎంగా రేవంత్‌రెడ్డి పూర్తిగా వైఫల్యం చెందినట్లే.ఇంతదారుణంగా అడ్మినిస్ట్రేషన్ ఉంటే ఇక వచ్చే ఎన్నికల్లో మేమే గెలుస్తాం..మళ్ళీ మాదే అధికారం అనడం కేవలం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడమే. ఇక మరో అంశం మీద చర్చించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.సీఎం రేవంత్ మాట్లాడే మాటల తీరు కాంగ్రెస్ సర్కార్‌ని ప్రజల్లో పూర్తిగా డ్యామేజ్ చేస్తున్నదే.మాజీ సీఎం కేసీఆర్,కేటీఆర్‌లపై రేవంత్ ఉపయోగిస్తున్న పదజాలం పూర్తిగా మటన్ కొట్టు భాషనే.ఇంత దారుణంగా దేశ చరిత్రలో ఏ సీఎం కూడా మాట్లాడి ఉండరు.ఒక సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నుంచి ఇలాంటి భాష రావడం పార్టీని, ప్రభుత్వాన్ని జనంలో పూర్తిగా దిగజార్చేదే.అదేవిధంగా కొత్త సంవత్సరం వేళ సీఎం హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి ఆంధ్రజ్యోతి పత్రికాధి పతి వేమూరి రాధాకృష్ణ ఇంటికి పోయి స్వయంగా కొత్త సంవత్సర శుభాకాంక్షలు చెప్పడంపై పలు విమర్శలున్నాయి. ఓ ముఖ్యమంత్రి స్వయంగా ఓ మీడియా అధిపతి దగ్గరికి వెళ్ళి శుభాకాంక్షలు చెప్పడం ఏంటనే ప్రశ్న సర్వత్రా ఉంది.అంటే తనకి అనుకూలంగా సదరు మీడియాలో కథనాలు రాస్తున్నందుకు చూపెట్టుకున్న అభిమానమా? లేక తమ పోటీదారులైన సీనియర్లను డ్యామేజ్ చేయడానికి సదరు మీడియా అధిపతి సహకారాన్ని కోరడమా? అనే సందేహాలున్నాయి.ఎందుకంటే జూబ్లీహిల్స్ ఎన్నికల ముందు ఇదే మీడియాలో రేవంత్‌కి వ్యతిరేకంగా కొందరు సీనియర్లు,మంత్రులు వ్యవహరిస్తున్నారని, రేవంత్ కష్టపడుతుంటే వీరంతా ఆయనకు మోకాలడ్డుతున్నారనే ఓ కథనం ప్రచురించారు. ఈ కథనం రేవంత్ రెడ్డే స్వయంగా సదరు మీడియా అధిపతికి చెప్పి రాయించుకున్నారా?లేక రేవంత్ మీద సానుభూతిని పెంపొందించి రేవంత్‌కు పోటీదారులను తప్పించే ఎత్తుగడా అనే అనుమానాలు కూడా ఉన్నాయి.అయితే సూక్ష్మంగా ఆలోచిస్తే కొందరు మంత్రులు,సీనియర్ నేతలను రేవంత్‌కి పోటీగా లేకుండా చేయాలనే యత్నం జరుగుతుందనే అనుమానాలు ఉన్నాయి.అందులో భాగంగానే కొన్ని మీడియాల్లో కొందరు మంత్రుల మీద తప్పుడు కథనాలు వస్తున్నాయనే గుసగుసలు విన్పిస్తున్నాయి.వాస్తవానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపులో రేవంత్‌దే పూర్తి క్రెడిట్ కాకున్నా ఆ గొప్పదనాన్నంతా తన ఖాతాలో వేసుకున్న రేవంత్ అధిష్టానం వద్ద తెలివిగా తన కుర్చీకి ఎసరు రాకుండా చూసుకోగలిగారు.బీహార్ ఎన్నికల్లో దారుణ ఓటమి చెందిన రాహుల్ నాయకత్వం..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలుపొందిన రేవంత్ నాయకత్వం ముందు తలవంచక తప్పలేదు.ఒకప్పుడు అపాయింట్‌మెంట్‌లే కరువయిన వేళ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం రేవంత్‌కి కలిసొచ్చేలా చేసింది.ఈ పరిస్థితుల్లో రేవంత్ తన సర్కార్‌ని సుస్థిరత పర్చుకునే యత్నాలు చేస్తున్నట్లుగా ఉంది.ఇంటా బయట పోటీదారులను ఇరుకునపెట్టే రాజకీయం చేస్తున్నట్లుగా ఉంది. బీఆర్ఎస్‌లో కవిత ఎపిసోడ్ వెనుక రేవంత్ హస్తం ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది.ఈ ప్రచారంలో నిజం అన్నట్లుగా కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన చాలా రోజుల అనంతరం శాసన మండలిలో బీఆర్ఎస్‌ని విమర్శించడానికి వేదిక చేసుకోవడం అనుమానాలకు తావిస్తోంది.బీఆర్ఎస్‌ని డ్యామేజ్ చేయడానికి కవితను అస్త్రంగా ఉపయోగిస్తున్నట్లుగా ప్రచారం ఉంది.ఏపీలో నాడు వైఎస్ షర్మిలను ఉపయోగించి వైఎస్ జగన్‌ని ఎలా దెబ్బతీశారో ఇప్పుడు తెలంగాణలో కూడా కవితను ప్రయోగిస్తున్నారనే ప్రచారంలో ఎంతో కొంత నిజం లేకపోలేదు. ఇక స్వంత పార్టీలోని తనకు పోటీదారులను,అసమ్మతి మంత్రులను డ్యామేజ్ చేయడంలో కూడా రేవంత్ పాత్ర ఉందనే వారు ఉన్నారు.కొందరు మంత్రులు తనకు తలనొప్పిగా ఉన్నారనే ఉద్దేశ్యంతోపాటు భవిష్యత్‌లో అసమ్మతి రాగం విన్పిస్తూ తన సీఎం కుర్చీకి ఎసరు తెస్తారనే కారణంతో కొందర్ని ఇరుకునపెడితే ఇక వారు సీఎం సీటు అనే ఆలోచనే చేయరనే ఎత్తుగడలో భాగంగానే ఇప్పుడు అధికారులతో మంత్రుల ప్రేమాయణం అంటూ ఫేక్ ప్రచారం చేస్తున్నట్లుగా గుసగుసలు విన్పిస్తున్నాయి. అన్నింటికన్నా ముఖ్యవిషయాన్ని గమనంలోకి తీసుకోవాలి.సీఎం రేవంత్ తనకంటూ ఓ ఎమ్మెల్యేల టీంని తయారు చేసుకుంటున్నట్లుగా ఉంది.కొందరు కొత్తగా గెల్చి అసెంబ్లీలోకి అడుగుపెట్టినవారిని ప్రోత్సహిస్తూ వారితో ఒక వర్గాన్ని తయారు చేసుకుంటున్నారనే ప్రచారం ఉంది. భవిష్యత్‌లో తన సీఎం కుర్చీకి ఎసరు వచ్చే పక్షంలో అధిష్టానాన్ని బెదిరించడానికి తనకంటూ స్వంత వర్గం ఉండాలనే ఆలోచన సీఎం రేవంత్‌లో మొదటి నుంచి ఉందంటారు.అయితే రేవంత్ రెడ్డి సీఎం కుర్చీకి ఇప్పట్లో ఎసరు వచ్చే పరిస్థితి అయితే కన్పించడం లేదు. ఎందుకంటే ఎన్ని విమర్శలు వచ్చినా.. పార్టీకి, ప్రభుత్వానికి ఎంత డ్యామేజీ ఏర్పడినా అధిష్టానాన్ని మెప్పించే వ్యూహాలు, ఎత్తుగడలు రేవంత్ రెడ్డి దగ్గర పుష్కలంగా ఉన్నాయంటారు.అధిష్టానాన్ని ఎలా సంతృప్తి పర్చాలో రేవంత్ రెడ్డికి బాగా తెల్సు అని పార్టీ వర్గాలు అంటుంటాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం తర్వాత సీఎం రేవంత్ హావభావాల్లో భారీ మార్పు కన్పిస్తోందని అంటున్నారు.కాలుమీద కాలువేసుకుని కూర్చునే విధానం నుంచి ప్రతిపక్షాల మీద నోరుపారేసుకునేదాకా ఆయనలో మార్పు కన్పిస్తోందంటారు.ఆ మార్పు పార్టీని మళ్ళీ అధికారంలోకి తీసుకొచ్చే మార్పు అయితే కాదనే వారు స్వంత పార్టీలోనే అనేకం ఉన్నారు.ఇక మరోవైపు రేవంత్ సర్కార్‌పై ప్రతిపక్ష బీఆర్ఎస్ కోట్లాది రూపాయలను ఖర్చుచేస్తూ విష ప్రచార యుద్ధాన్నే చేపడుతోంది.ఏ చిన్న అవకాశం చిక్కినా ప్రభుత్వాన్ని బదనాం చేస్తోంది.గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు రేవంత్ వేసిన దుష్ప్రచార అస్త్రాన్నే ఇప్పుడు కేటీఆర్ తిరిగి రేవంత్‌పై ప్రయోగిస్తుండటం గమనార్హం.ఈ దుష్ప్రచార వ్యూహంలో మంత్రులే కాదు కొందరు ముఖ్య పార్టీనేతలే ఇరుక్కుని విలవిలలాడుతుండటం చూస్తున్నాం. ఇదంతా పొమ్మనలేక పొగపెట్టుడు కాదు పొమ్మనే పొగపెడుతున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.తనకు పోటీదారులుగా ఉన్నవారు..తన మాట ఖాతరు చేయని వారిని ఖతం చేయడమనే వ్యూహం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. రానున్న రోజుల్లో ఈ విష రాజకీయం ఎక్కడికి పాకుతుందో ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాలి.

..................

మానసాని కృష్ణారెడ్డి
8074124190